క్లుప్తంగా

కమనీయం..లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న దృశ్యం

కంబదూరు: మండలంలోని కదిరిదేవరపల్లిలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చెన్నరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితులు,అర్చకులు సంప్రదాయబద్ధంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సం వైభవంగా జరిపించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సాయినాథ్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, మూర్తి, అర్చకులు రవి, నరసింహమూర్తి, నరసింహప్ప, అంజినప్ప, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం



ఈత మట్టలతో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

కంబదూరు: మండల కేంద్రంలోని సీఅండ్‌బీజీ మిషన్ చర్చిలో క్రైస్తవులు మట్టల ఆదివారం జరుపుకున్నారు. క్రైస్తవులు ఈత మట్టలను చేతపట్టుకొని వీధుల గుండా ర్యాలీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్, సంఘ పెద్దలు దినకర్, జాన్‌శాస్త్రీ, ప్రభుదాస్, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



కూడేరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రణయ్ రెడ్డి

కూడేరు: అనంతపురంలో ఉదిరిపికొండకు చెందిన టీడీపీ నేత షేక్ పీరా, మరికొందరు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ రెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ, వైఎస్సార్ సీపీ నేతలు రామ్మోహన్, ఆనంద్, నరేష్, క్రిష్టప్ప, నాగేంద్ర పాల్గొన్నారు.

కడమలకుంటలో ప్రచారం



కడమలకుంటలో ప్రచారం చేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆదివారం కడమలకుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణకు మద్దతుగా ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సర్పంచులు జ్యోతిబాయి, భూమా కమలమ్మ, మహిళావిభాగం కార్యదర్శి సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భంభంబాబా దీపారాధన

రాయదుర్గంటౌన్: పట్టణంలో వెలసిన మహాయోగి భంషేక్ అబ్దుల్ వాహేబ్ స్వాముల 55వ ఉరుసు వైభవంగా జరిగింది. ఆదివారం సాయంత్రం చిరాఖేన్ (దీపారాధన) నిర్వహించారు. అనంతరం భంషేక్ అబ్దుల్ స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంపై పట్టణ వీధుల్లో ఊరేగించారు.

రేణుకాచార్యుల జయంతి



రేణుకాచార్యుల చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఉరవకొండ జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేణుకాచార్యుల జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు అభిషేకం, మహామంగళహారతి, రుద్రాభిషేకం, కుంకుమార్చన చేశారు. అనంతరం జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేణుమాచార్యుల చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు గుడిబండయ్య, ఉపాధ్యక్షులు రాజప్పయ్యస్వామి, కార్యదర్శి రుషేంద్ర, బసవరాజు, విజయ్‌కుమార్, శ్రీకంఠం, ప్రసాద్, రాజేష్, నటరాజు మఠం, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

జగనన్న చేసిన మేలు మరవద్దు

- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



7వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మేలు మర్చిపోద్దని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో వార్డు కౌన్సిలర్ సుధీప్తి, సీనియర్ నాయకుడు సుధీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించుకుంటే సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉంటారని గుర్తుచేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుల పార్టీలను నమ్మకండని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ మారుతమ్మ, ఆయా వార్డుల కౌన్సిలర్లు అర్చన, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, సురేష్, తిరుమల వెంకటేశులు, వెలుగు నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్, సురేష్, పేరం స్వర్ణలత, రామాంజనేయులు, బొమ్మయ్య, బాబా, నాగరాజు, కిరీటి, రేవన్న గౌడ్, పరంధామరెడ్డి, మల్లికార్జున, శ్రీకాంత్‌రెడ్డి, గోళ్ళసూరి, అమానుల్లా, అజయ్, షేక్షావలి, దివ్య, నాయకులు శ్రీకాంత్, మల్లి, చరణ్, వంశీ, సూరి, ప్రసాద్, బిక్కిహరి, రాజు, జాకీర్, జోసెఫ్ కిశోర్, రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

కళ్యాణదుర్గం: టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి శెట్టూరు మండలం లక్ష్మంపల్లికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో పార్టీలోకి చేరారు. లక్ష్మంపల్లి టీడీపీ 6వ వార్డు సభ్యురాలి భర్త వన్నూరుస్వామి, కాంగ్రెస్ నుంచి వెట్టి రామాంజనేయులు, సీఎం వన్నూరప్ప , తిప్పేస్వామికి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. జెడ్పీటీసీ మంజునాథ్, మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, ఎంఎస్ రాయుడు, తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ ముత్యాలు, రవి, నాగరాజు, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

జక్కిరెడ్డిపల్లిలో పలువురు చేరిక.. : కంబదూరు మండలం జక్కిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, మల్లన్న, టీడీపీకి చెందిన ఫక్కీరప్ప ఎంపీ రంగయ్య సమక్షంలో ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక నాయకులు పురుషోత్తం, ప్రకాష్, లక్ష్మీనారాయణ, గోపాల్, గురుస్వామి,తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని చాపిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. కార్యక్రమంలో చాపిరి సర్పంచ్ హనుమంతు, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని పడమటి కోడిపల్లికి చెందిన నీరుగంటి తిప్పేస్వామి , తలారి మారెన్న టీడీపీని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీటీసీ నరసింహులు, నాయకులు గోవిందు, మంజు, ఆంజనేయులు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య



కండువా కప్పుతున్న ఎంపీ తలారి రంగయ్య



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ



రాజేశ్వరి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, శంకరనారాయణ

రాయదుర్గం రూరల్: ఆవులదట్లకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బెస్త రామచంద్ర తల్లి బెస్త రాజేశ్వరి ఆదివారం మృతిచెందింది. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, మెట్టు గోవిందరెడ్డి ఆవులదట్లకు వెళ్లి రాజేశ్వరి మృతదేహాన్ని సందర్శించి,నివాళులర్పించారు. నాయకులు ధర్మానాయక్, నారాయణనాయక్, వెంకటేశ్ నాయక్, తిప్పేస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాటిల్ తిమ్మారెడ్డికి నివాళి



తిమ్మారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న విశ్వేశ్వరరెడ్డి దంపతులు

బెళుగుప్ప: మండల నాయకుడు పాటిల్ తిమ్మారెడ్డి (61) ఆదివారం గుండె పోటుతో మృతి చెందాడు. తిమ్మారెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరితో కలిసి నివాళులర్పించారు. తిమ్మారెడ్డి భార్య త్రివేణమ్మ, కుమారులు యశ్వంత్‌రెడ్డి, తరుణ్‌రెడ్డిని వారు పరామర్శించారు. వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు గౌని ఉపేంద్రరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ మచ్చన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, రఘురామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వై. మధుసూదన్‌రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

చాబాలలో గడ్డివాముల దగ్ధం

ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాలలో రైతు ఎర్రిస్వామికి చెందిన రెండు గడ్డివాములకు ఆదివారం నిప్పంటుకుంది. గ్రామశివారులో గడ్డివాములు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో గ్రామస్తులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రెండు గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో రూ.80 వేల వరకు నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు.

జగన్‌తోనే బడుగులకు రాజ్యాధికారం



కురుబల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శంకరనారాయణ (చిత్రంలో) మెట్టు

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమైందని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాలగుండ్ల శంకరనారాయణ, మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓబుళాచారి రోడ్డులో కురుబలు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాలూక కురుబ సంఘం అధ్యక్షుడు గురుమల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడారు. రాజకీయాల్లో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఏకైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అర్హతే ప్రామాణికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు సంక్షేమ పథకాలను ఇంటికే చేర్చారన్నారు. కురుబలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేలా జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో 2019 ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీగా అవకాశం కల్పించారన్నారు. ఇద్దరికి మంత్రి పదవులు కల్పించారన్నారు. 2024 ఎన్నికల్లోనూ ఎంపీ, రెండు ఎమ్మెల్యే స్థానాలు మనకే దక్కాయన్నారు. టీడీపీ హయాంలో కురుబలకు ఈ మేలు ఎందుకు జరగలేదో ఆలోచించాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అణగారి వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని వదిలేశాడన్నారు. జగన్ మళ్లీ గెలిస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత దక్కుతుందన్నారు.అనంతరం కంబళి, పూలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు ఆలూరు చిక్కన్న, ఎంద్రకాయ వన్నూరప్ప, శివలింగ, వడ్రవన్నూరు అరుణ్, గోనబావి కురుబ రామాంజనేయులు, సర్పంచ్ పరమేశ్, కురుబ శ్రీధర్, వివిధ మండలాల కురుబలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించండి



బెంగళూరులో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పార్టీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయని, మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఆదివారం బెంగళూరులోని బసవభవన్‌లో ఉరవకొండ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా విశ్వేశ్వరరెడ్డి, ప్రణయ్‌రెడ్డిలు హాజరయ్యారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి పథకాలతో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారన్నారు. బెంగళూరులో నివాసం ఉన్న నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభలో ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, సత్యం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మేమంతా జగనన్న వెంటే నడుస్తాం



రాజీనామా లేఖను సర్పంచ్, ఎంపీటీసీకి అందిస్తున్న దర్గాహొన్నూరు వలంటీర్లు

బొమ్మనహాళ్: వలంటీర్ సేవలకన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం కోసం తామంతా పని చేస్తా మని దర్గాహొన్నూరు పంచాయతీ వలంటీర్లు తెలియజేశారు. ఆది వారం 33 మంది వలంటీర్లు రాజీ నామా చేశారు. అనంతరం వలంటీర్లు బడిగే వన్నూరుస్వామి, వై.హనుమంత, హైమావతి, పెద్ద ఓబులేసు, నాగప్ప, మంజు, వన్నప్ప, బంగి వన్నూరుస్వామి, శరణబసవ, ముత్యాలు, బుజ్జప్ప, తనుజబేగం, తిరుపాలమ్మ, భాస్కర్, నాగరాజు, భాస్కర్, రవికుమార్, జి. వన్నూరుస్వామి, రామంజినేయులు, వన్నేష్, ప్రసాద్, సురేష్, అరుణమ్మ, రవికుమార్‌రెడ్డి, పొజియబేగం, కె.వన్నూరప్ప, రాజశేఖర్ మాట్లాడారు. ఉపాధి లేక ఖాళీగా ఉన్న సమయంలో తమకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఉపాధి అవకాశం కల్పించారన్నారు. పేదలు, పెత్తందార్లకు మధ్య జరిగే ఈ ఎన్నికల్లో జగనన్న విజయం కోసం తామంతా పనిచేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం రాజీనామా లేఖను గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలకు అందజేశారు. ఎంపీడీఓ విజయమ్మకు రాజీనామా లేఖను అందజేస్తున్నట్లు చెప్పారు.

మోసానికి రోల్‌మోడల్ చంద్రబాబు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: దగా, మోసానికి రోల్ మోడల్ చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. పట్టణంలోని 13వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్ ప్రతాప్, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. జనగన్న చేసిన మేలు, గత టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. చంద్రబాబుకు ఓటేయడం అంటే సంక్షేమ పథకాలు, అభివృద్ధి రద్దు చేసుకోవడమే అని స్పష్టం చేశారు. చంద్రబాబు లక్ష్యం ప్రజలను దోచుకోవడం అయితే..జగనన్న లక్ష్యం పేదలకు మేలు చేయడం అన్నారు.

ఓటమి భయంతో కాలవ బీరాలు..

టీడీపీ హయాంలో మంత్రిగా కాలవ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గానికి చేసింది శూన్యమని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సొంత ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజాలను విస్మరించిన ఘనుడు అన్నారు. 2019 ఎన్నికల్లో కాలవను ప్రజలు ఘోరంగా ఓడించారన్నారు. ఎన్నికల్లో కాలవను మరోసారి ప్రజలు చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు వలిబాషా, శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదమ్మ, పొరాళ్ల గోవిందరాజులు, బండి అజయ్, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గోనబావి నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, గౌని శ్రీరామిరెడ్డి, గంగాధర్‌యాదవ్, వంశీ, రఫీక్, కొలిమి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలన దినోత్సవ ర్యాలీ

రాయదుర్గంటౌన్: క్షయవ్యాధి శాశ్వత జబ్బుకాదని, ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యుడు మున్వర్‌రాజ్, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ రమేష్ పేర్కొన్నారు. ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ(టీబీ) నివారణ దినోత్సవం నిర్వహించారు. టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ శ్రీకాంత్‌నాయక్, ల్యాబ్‌టెక్నీషియన్ సురేష్‌బాబు, శశికళావతి, ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, ఐసీటీసీ ఎల్‌టీ అల్తాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: గ్రామాల్లోని ప్రజలు క్షయపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు శ్రీలక్ష్మీ, మల్లీశ్వరి, గీతాభార్గవి సూచించారు. ఆదివారం బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉద్దేహాళ్, లింగదహాళ్‌లో అవగాహన ర్యాలీలు చేశారు. వైద్య సిబ్బంది గోవర్ధన, రమణ, జైనాబీ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని డాక్టర్లు అర్షద్, రాజేష్ కుమార్ తెలిపారు. ఆదివారం క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ నరసరెడ్డి, టీబీ సిబ్బంది శివ, సత్యనారాయణ, మాణిక్యరావు, రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

26న ఇంటింటికీ మన విశ్వన్న

వజ్రకరూరు: మండల కేంద్రంలో ఈనెల 26న మధ్యాహ్నం 2 గంటల నుంచి ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఆదివారం వారు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ తదితరులు హాజరవుతారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచు మోనాలిసా, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్‌సురేష్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, మండల కార్యదర్శి నల్ల బోతులరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి తిప్పేరుద్ర స్వామి జాతర

బ్రహ్మసముద్రం: ఎరడికెరలో గురుతిప్పేరుద్ర స్వామి జాతర సోమవారం నుంచి జరగనుంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్వామి రథోత్సవం, బుధ వారం పూలరథం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

వీరాంజనేయులుకు పరామర్శ

కూడేరు: కడదరకుంటకు చెందిన కూర్మం వీరాంజనేయులు అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రా రెడ్డి ఆస్పత్రికి వెళ్లి వీరాంజనేయులును పరామర్శించారు.

నాటుసారా విక్రేత అరెస్ట్

వజ్రకరూరు: మండలంలోని కడమలకుంటలో నాటుసారా విక్రేత టి.సుధాకర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ నరేష్ ఆదివారం తెలిపారు. అతని నుంచి ఆరు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామన్నారు.

లారీలో తరలిస్తున్న ఆవుల పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్: అక్రమంగా లారీలో తరలిస్తున్న 18 ఆవులను పట్టణ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. పట్టణ సీఐ హరినాథ్ తెలిపిన మేరకు..కర్ణాటక ప్రాంతంలోని హొస్పేట్ ప్రాంతానికి చెందిన ఆదర్శ, గిరిష్ నాయక్ లారీలో ఆవులను అనంతపురానికి తరలిస్తున్నారు. మారుతీ వేబిడ్జి సమీపంలో పట్టణ పోలీసులు లారీని పట్టుకున్నారు. ఆవులను తరలిస్తున్నవారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

30 లీటర్ల నాటుసారా స్వాధీనం

కంబదూరు: మండలంలోని గొల్లపల్లి శివారులోని ఆర్‌బీకే కేంద్రం ఎదురుగా ఓ ఇంట్లో ఆదివారం 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.

అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

ఉరవకొండ: హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉమ్రాయాత్రికుడికి వీడ్కోలు

ఉరవకొండ: పవిత్ర మక్కా, మదీనా ఉమ్రా యాత్రకు బయలుదేరిన సయ్యద్ తఖీబాబాకు వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నాయకులు ఆదివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, కోఆప్షన్ సభ్యులు పామిడిసలీం, పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్లసలీం సయ్యద్ తఖీబాబాను సన్మానించారు.

వాహనాల తనిఖీ

కూడేరు: స్థానిక మార్కెట్‌యార్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద, అనంతపురం - బళ్లారి ప్రధాన రహదారిపై సీఐ శివరాముడు, ఎస్‌ఎస్‌టీ టీం సభ్యులు వాహనాలు తనిఖీ చేశారు. సీఐ శివరాముడు మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభ పెట్టడానికి చీరలు, ముక్కుపుడకలు, ఇతర కానుకలను ఆధారాలు లేకుండా తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజశేఖర్, ఏఎస్‌ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

డిఫెన్స్ ఉద్యోగాలకు 12 మంది ఎంపిక

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మొదటి, ద్వితీయ సంవత్సరానికి చెందిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులు డిఫెన్స్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వీరేష్ తెలిపారు. డిఫెన్స్ అకాడమీ అనంతపురం కోచింగ్ సెంటర్ నిర్వహించిన ఫిజికల్ ఫిట్‌నెస్, రిటన్స్ టెస్ట్‌లో 12 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, మిలటరీ, నేవీ, ఆర్‌పీఎఫ్ ఉద్యోగాలకు సెలెక్ట్ చేసినట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వేణుగోపాలాచారితో కలిసి ప్రిన్సిపాల్ వివరాలు తెలియజేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

గుమ్మఘట్ట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించే ప్రసక్తే లేదని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలంలోని తాళ్లకెర, కేపీ కుంట ప్రజలతో ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

నరసప్ప సేవలు మరువలేనివి

కళ్యాణదుర్గం రూరల్: స్వాతంత్య్ర సమరయోధుడు హిందీ నరసప్ప సేవలు మరువలేనివని సామాజిక సేవా అవార్డు గ్రహీత చాల్లా కిశోర్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ నరసింహులు, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి అన్నారు. ఆదివారం పట్టణంలోని చల్లా కాంప్లెక్స్‌లో హిందీ నరసప్ప వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం టీచర్ మల్లికార్జున, తదితరులు మాట్లాడుతూ సమరయోధుడు అయిన హిందీ నరసప్ప నిజాయతీకి నిలువెత్తు నిదర్శనమన్నారు. నియోజకవర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యి, ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ది ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్

ఉరవకొండ ఎం. 642, క్రి.ఎం. 642, మెయిన్ రోడ్, ఉరవకొండ - 515812, అనంతపురం (జిల్లా) ఆం.ప్ర. ఫోన్: 08496-25708, ఈమెయిల్: ceouc16@gmail.com

స్వాధీన ప్రకటన (గర్తుగా)

నిబంధన 8(1)

[illegible]

క్ర.సం.	రుణగ్రస్తులు గ్యారంటీ దారుల వివరాలు	బకాయి మొత్తం రూపాయల్లో	డిమాండ్ నోటీసు తేది
1-2	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
2-3	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
3-5	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
4-8	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
5-10	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
6-13	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
7-14	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024
8-15	[illegible]	[illegible]	30-11-2023 / 30-01-2024

తేది: 25-03-2024
స్థలం: ఉరవకొండ

సం/- ది చైర్మన్
ది ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ఉరవకొండ